# జన ప్రభంజనం

## మంత్రి హరీశ్‌రావు రోడ్‌షోకు భారీగా జనం



మిరుదొడ్డిలో మంత్రి హరీశ్‌రావు రోడ్‌షోకు భారీగా హాజరైన జనం

మిరుదొడ్డి, నవంబర్ 22: బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌డ్డికి మద్దతుగా బుధవారం మిరుదొడ్డి, అక్బర్‌పేట - భూంపల్లి మండల కేంద్రాల్లో ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా తరలివచ్చిన ప్రజలు, బీఆర్‌ఎస్ నేతలతో మిరుదొడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రాలు గులాబీమయంగా మారాయి. రోడ్‌షో జరుగుతున్న క్రమంలో రామక్క పాటపై మహిళలు, పురుషులు నృత్యం చేశారు. కత్తి పోటుకు గురై తిరిగివచ్చిన ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, మంత్రి హరీశ్‌రావులను చూడడానికి వృద్ధులు సైతం తరలివచ్చారు. రెండు రోడ్‌షోలు విజయవంతం కావడంతో గులాబీ శ్రేణులు ఫుల్ జోష్‌లో ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల సాయిలు, జడ్పీటీసీ సూకురి లక్ష్మీలింగం, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ నమిలె భాస్కరాచారి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజు, వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, సర్పంచ్‌లు రంగమైన రాములు, స్వరూపా భిక్షపతి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు బాల మల్లేశం గౌడ్, మాజీ ఎంపీపీ పంజాల కవిత, బీఆర్‌ఎస్ మిరుదొడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి మండలాల అధ్యక్షులు తోట అంజిరెడ్డి, జీడిపల్లి రవి, దుబ్బాక పీఏసీఎస్ చైర్మన్ కైలాసం, దుబ్బాక ఏఎంసీ చైర్మన్ చింతల జ్యోతికృష్ణ, ఎంపీటీసీలు సుతారి నర్సింహులు, ధర్మారం లక్ష్మీమల్లయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు వల్లాల సత్యనారాయణ, నంట బాపురెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఎండీ అహ్మద్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు సిద్దాల సత్తయ్య, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ సల్లూరి మల్లేశం, మాజీ ఎంపీటీసీలు గొట్టం బైరయ్య, దార స్వామి, పార్టీ యువత విభాగం మండల అధ్యక్షుడు కుమార్, బీఆర్‌ఎస్ నాయకులు ధర్మారం బాబు, కాస కిష్టయ్య, గొల్ల రాములు, దార మలయ్య, లింగా వెంకట్‌రెడ్డి, చంద్రసాగర్, సిరినేని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లో చేరికలు



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

రాయపోల్, నవంబర్ 22: దౌల్తాబాద్ మడంలంలోని బీజేపీ ఇందుప్రియాల్ బూత్ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌చారి, మత్స్య పారిశ్రామిక సహకర సంఘం మాజీ అధ్యక్షులు వీరమ్మ, కనుకయ్య, బీజేపీ గ్రామ బూత్ అధ్యక్షుడు వెంపల్లి మహేశ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ధర్మయ్య తదితరులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి వారికి గులాబీ కాండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ శ్యామలాకుమార్, ఎంపీటీసీ వీరమ్మామల్లేశం, బీఆర్‌ఎస్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్‌షాదుల్లా, నాయకులు కొత్తింటి స్వామి, గుంటి దామోదర్ వెంపల్లి శ్రీను, వీరస్వామి పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల డిపాజిట్లు గల్లంతే..





తిర్మాలాపూర్‌లో ప్రచారంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలు, మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్, పృథ్వీరెడ్డి

- ప్రజల ఆశీర్వదంతో కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయం
- మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్, కొత్త ప్రభాకర్‌రెడ్డి తనయుడు పృథ్వీరెడ్డి

రాయపోల్, నవంబర్ 22: ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు డిపాజిట్లు రావని మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం దౌల్తాబాద్ మండలం తిర్మాలాపూర్, మహ్మద్‌షాపూర్, కోనాపూర్, శేరుపల్లి బందారం, శౌరిపూర్, అహ్మద్‌నగ్, మల్లేశంపల్లి గ్రామాల్లో కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా అతని తనయుడు కొత్త పృథ్వీరెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. గ్రామగ్రామాన వీరికి మహిళలు బతుకమ్మలు, బోనాలు, మంగళహారతులు, డప్పుచప్పుళ్లతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్‌కు కాలం చెల్లిందని, బీజేపీకి ఉనికి లేదన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్‌రెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉప ఎన్నికలో ఓట్ల కోసం ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఎన్నో హామీలిచ్చి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి మాయమాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు రహీమొద్దీన్, సొసైటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బండారు దేవేందర్, సర్పంచ్‌లు భాగ్య, స్వప్నాజనార్దన్‌రెడ్డి, దారా సత్యనాయణ, ఎంపీపీ సంధ్యారవీందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పూజితారెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు స్టివాన్‌రెడ్డి, ఎంపీటీసీ నవీన్, నాయకులు సర్వుగాని యాదవరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నగరాజు, మధు, పాషా, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# జీవితం ప్రజాసేవకే అంకితం





మిరుదొడ్డిలో మంత్రి హరీశ్‌రావు రోడ్‌షోకు హాజరైన జనం, మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి

- ప్రజల ఆశీర్వాదంతో బతికి బయట పడ్డా
- కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి
- అందరి సహకారంతో దుబ్బాకను అభివృద్ధి చేస్తా
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

మిరుదొడ్డి, నవంబర్ 22: నా బొందిలో ప్రాణం ఉన్నంత వరకు దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. దుండగుడి చేతిలో కత్తి పోటుకు గురై దవాఖానాలో చికిత్స పొందిన అనంతరం మొదటిసారిగా మంత్రి హరీశ్‌రావుతో కలిసి బుధవారం మిరుదొడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రాల్లో రోడ్‌షోల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కత్తి పోటుకు గురై 15 రోజులు దవాఖానల్లో చికిత్స పొందానని, దుబ్బాక ప్రజల ఆశీర్వాదంతోనే బతికి బయటపడ్డానని ఉద్వేగానికి లోన్యాయ్యరు. తనకు ప్రజల్లో వస్తున్న ఆధరణను చూసి ఓర్వలేకనే నాపై కత్తితో దాడి చేయించారని ఆరోపించారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో మాయమాటలు చెప్పి గెలిచి నియోజకవర్గ ప్రజలకు ఒక్క రూపాయి పని కూడా చేయలేదన్నారు, తాను దవాఖానల్లో చికిత్స పొందుతున్నా బీఆర్‌ఎస్ కార్యకర్తలు తన కోసం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మిరుదొడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి మండలాల ప్రజా ప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభాకర్‌రెడ్డితోనే దుబ్బాక అభివృద్ధి



రామారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత, పక్కన జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ

రాయపోల్, నవంబర్ 22: దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా, నిరంతరం ప్రజాసేవకే పని చేస్తున్న ఎంపీ, బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాయపోల్ మండలంలోని సయ్యద్‌నగర్, రామారం, గోల్లపల్లి, ఉదయాపూర్, రాంసాగర్, ముంగిస్‌పల్లి, పెద్దాఆరెపల్లి గ్రామాల్లో కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సోలిపేట సతీశ్‌రెడ్డి, మామిడి మోహన్‌రెడ్డి, మండల నాయకులతో కలిసి ప్రచారం చేశారు. కాంగ్రెస్, బీజేపీలు గెలవడమే లక్ష్యంగా అలవికాని హామీలిస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారానికి మహిళలు బోనాలు, బతుకమ్మలు, మంగళహారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో జడ్పీటీసీ యాదగిరి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇప్ప లక్ష్మి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు రేకుల నర్సింహారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ పడకంటి శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, ప్రజాసంఘాల నాయకులు కేఆర్ భీమసేన, బీఆర్‌ఎస్ మండల మహిళా నాయకురాలు భాగ్యలక్ష్మి, సర్పంచ్‌లు సరోజనాహన్మంత్, సంధ్యారాణీగణేశ్, కరుణాకర్, బీఆర్‌ఎస్ యువజన నాయకులు రాజిరెడ్డి, ఇప్ప దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాకలో గులాబీ జెండా ఎగురవేద్దాం



ఇంటింటి ప్రచారానికి వెళ్తున్న చైర్‌పర్సన్ వనిత, నీలకంఠ సమాజం సభ్యులు

దుబ్బాక టౌన్, నవంబర్ 22: అభివృద్ధి, సంక్షేమ పథకాలను కండ్లనిండా చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితభూంరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం దుబ్బాక పట్టణంలో జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మెదక్ ఎంపీ, బీఆర్‌ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించి ఓటు వేయాలని అభ్యర్థించారు. 12,13, 14,15, 17, 18, 20వ వార్డుల్లో కౌన్సిలర్లు ఆస యాదగిరి, దేవుని లలిత, పులిగారి కల్పన ఎల్లం, పల్లె మీనా రామస్వామిగౌడ్, బట్టు యాదమ్మ ఎల్లం, లొంక రాజవ్వలచ్చయ్య, నాయకులు బట్టు ఎల్లం, బండి రాజు ప్రచారం చేశారు. గోనె మధు, అంకం దుబ్బయ్య, పండు, తదితరులు పాల్గొన్నారు. దుబ్బాక పట్టణంలో నీలకంఠ సమాజం ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతు ప్రకటించి ప్రచారంలో పాల్గొన్నారు. పట్టణంలోని క్రైస్తవులు బీఆర్‌ఎస్ నాయకుడు సికిందర్ సమక్షంలో కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో రాజరత్నం, ఎద్దు రాజు, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. మసీద్ కమిటీ అధ్యక్షుడు ఖలీల్ ఆధ్వర్యంలో డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రచారంలో నవాబ్, మొయినొద్దీన్, ఫరూఖ్, రాజు తదితరులు పాల్గొన్నారు.